## గురువును సన్మానించిన బిజెపి నాయకులు



**బుచ్చి జులై 10 ప్రభాతవార్త :** గురుపౌర్ణమి పురస్క రించుకొని హిందూ సాంప్రదాయం ప్రకారం బుచ్చిరెడ్డి పాళెం అర్బన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రామిశెట్టి కళ్యాణ్ కుమార్ ఆధ్వర్యంలో బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీ ఏరియా కనిగిరి రిజర్వాయర్ వద్ద వున్న శ్రీకాళహస్తీశ్వర జ్ఞాన దుర్గం బిక,శక్తి పీఠం, పీఠాదిపతి, పొన్నూరే కుమారస్వామి, ఆచారిని వారి పీఠం దగ్గర శాలువా కప్పి గౌరవించడం జరిగింది. పెద్దూరులో నివాసం ఉన్నటువంటి బిజెపి సీనియర్‌నాయకులు కోప్పోలు మస్తానయ్యను,రామకృష్ణానగర్‌లో కాపురం ఉంటున్నటువంటి యోగా గురువు కల్లూరు బ్రహ్మయ్యను వారి ధర్మపత్ని సుమనను శాలువ కప్పి గౌరవించారు. ఈకార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, అర్బన్ పూర్వ అధ్యక్షులు రామిశెట్టి మోహన్‌బాబు,ఎస్‌సిమోర్చ జిల్లా ఉపాధ్యాక్షులు గోళ్ల నరసింహులు, ఓబిసి మోర్చ జిల్లా కార్యవర్గ సభ్యులు మాచవరం శ్రీనివాసులు, బుచ్చిరెడ్డిపాళెం అర్బన్ ప్రధాన కార్యదర్శి గోలి సురేంద్ర, అర్బన్ మహిళా మోర్చ అధ్యక్షురాలు జడపల్లి రమణమ్మ, అర్బన్ ఉపాధ్యాక్షులు సందల నాగేశ్వరరావు, కోణం శ్రీనివాసులు,అర్బన్ కార్యదర్శి బొందిలి శాలినిరాణి, బిజెపినాయకులు ,మామిళ్ళ శ్రీనివాసులు,వెంకటాద్రి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేని సన్మానించిన కృష్ణాపట్నం టిడిపి నాయకులు

**ముత్తుకూరు, జూలై 10, ప్రభాతవార్త :** మండలంలోని ఈదూరు ఈశ్వరమ్మ ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్స్ సమావేశం సందర్భంగా ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా కృష్ణాపట్నం టిడిపి నాయకులు ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని శాలువ కప్పి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యేను సన్మానించిన వారిలో కృష్ణపట్నం టిడిపి నాయకులు రాగాల శివకృష్ణ, సిద్దేశ్వర స్వామి దేవస్థానాల చైర్మన్ మావిడాల శ్రీనివాసులు, అలాగే విద్యా కమిటీ చైర్మన్ వావిళ్ళ వెంకటరమణయ్య అక్కయ్య గారి మొలకయ్య, పూరినీ మహేష్. పెళ్లూరు అనిల్ తదితరులు ఉన్నారు.

## నెల్లూరు సిటీలో మంత్రి నారాయణ, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, సుడిగాలి పర్యటన, అభివృద్ధి పనుల పరిశీలన



**నెల్లూరు, జులై 10, ప్రభాతవార్త – వైద్యం :** నెల్లూరు నగరంలో పలు ప్రాంతాల్లో రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణతో పాటు ఎంపీ వేఇరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పలు ప్రాంతాల్లో సుడిగాలి పర్యటన చేశారు. ముందుగా నగరంలోని 16వ డివిజన్ జగదీష్ నగర్ లో 25 లక్షలతో ఎండ్ టు ఎండ్ రోడ్డును పరిశీలించారు. అనంతరం 15వ డివిజన్లో బాలాజీ నగర్‌లో కాలువ పూడిక తీత పనులను స్వయంగా పరిశీలించారు. అదే విధంగా ఏడాది సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం సంబంధించిన కరపత్రాలను ఎంపీ వేమిరెడ్డితో పాటు మంత్రి నారాయణ ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందజేసి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. అనంతరం 8వ డివిజన్లో ఆర్‌ఎస్‌ఆర్‌లో నిర్వహిస్తున్న మెగా పేరెంట్ టీచర్ మీటింగ్లో పాల్గొని ఉత్తమ విద్యార్థులను సన్మానించి.. అనంతరం మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన చిన్నారులు నృత్య ప్రదర్శన అందర్నీ ఆకట్టుకుంది. తల్లిదండ్రులు విద్యార్థులతో కలిసి మంత్రి, ఎంపీ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో 45 వేల 94 ప్రభుత్వ ఎయిడెడ్ స్కూల్స్ పేరెంట్స్ టీచర్స్ మీటింగ్లో పాల్గొనడం జరుగుతుందని, భారతదేశంలోనే ఎక్కడా కూడా ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమం జరగలేదన్నారు. విద్యార్థుల చదువు నడవడికలు పేరెంట్స్ తెలుసుకునేందుకే కార్యక్రమాన్ని చేపట్టినట్లు మంత్రి నారాయణ తెలిపారు. పెద్ద పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే ఉద్దేశంతో మంత్రి నారా లోకేష్ పేరెంట్స్ టీచర్ మీటింగ్ పెట్టారన్నారు. నెల్లూరు ప్రజల తరుపున మంత్రి లోకేష్‌కి నారాయణ కృతజ్ఞతలు తెలిపారు. చదువుకు పేదరికం అడ్డు కాదని అందుకే నేనొక నిదర్శనం అని తెలిపారు. పిల్లలకు చదువే తల్లిదండ్రులు ఇచ్చే ఆస్తి అని. గత ప్రభుత్వం చేసిన అప్పులు తీరుస్తూ సంక్షేమాన్ని మా ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి తల్లికి వందనం అందిస్తున్నామన్నారు. తాను చదివి తొలి ఉద్యోగం చేసిన వీఆర్సీ పాటశాలను గత ప్రభుత్వం మూసేసిందని మండిపడ్డారు. 15 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో సిద్దమైన వీఆర్సీని మంత్రి నారా లోకేష్ ప్రారంభించారని ఎన్సీసీ సిబ్బంది, తన కుమార్తె వీఆర్సీని అద్భుతంగా తీర్చిదిద్దారని తెలిపారు. ఆర్‌ఎస్‌ఆర్ స్కూల్‌ను ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దత్తత తీసుకున్నారని, వీఆర్‌సీ కంటే అద్భుతంగా ఆర్‌ఎస్‌ఆర్ పాఠశాలను తీర్చిదిద్దుతారని వారు తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరానికి ఈ స్కూల్ సిద్దంగా ఉంటుందని, అదే విధంగా డీఎస్‌ఆర్ కన్‌స్ట్రక్షన్స్ మూలాపేట స్కూల్‌ను దత్తత తీసుకొని ఆధునీకరణ పనులు చేపడుతుందన్నారు. ఆర్ధికంగా స్థిరపడ్డ నెల్లూరు వాసులు పీ 4 ద్వారా స్కూల్ దత్తతకు ముందుకు రావాలన్నారు. అనంతరం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు ఈ సందర్భంగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ఒక మంచి కార్యక్రమం అని. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అద్భుతమైన ఆలోచన చేశారని, లోకేష్ ప్రవేశపెట్టి లిప్ అనే కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దుకునేందుకు పేరెంట్స్‌కు ఒక మంచి అవకాశం అన్నారు. ఆర్థిక పరిస్థితి భాగా లేకపోయినా తల్లికి వందనం పేరుతో డబ్బులు ప్రభుత్వం వారి ఖాతాలో జమ చేసిందని గుర్తు చేశారు. విద్యా వ్యవస్థకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. నెల్లూరు సిటీలో అభివృద్ధి పనులు పురుగులు పెడుతున్నాయన్నారు. నాలుగు కోట్లతో పూడికతీత పనులు చేపట్టడం శుభపరిణామం అని తెలిపారు. గత ఐదేళ్లుగా పూడిక తీత పనులు చేపట్టలేదన్నారు. ఏడాది పాలనలో ప్రజలు ఎంతో ప్రశాంతంగా సంతోషంగా ఉన్నారని తెలిపారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం విశేష ఆదరణ లభిస్తుందని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ నందన్, డీఈఓ బాలాజీ రావు, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్ళపాక అనురాధ, మాజీ జడ్పీటీసీ విజేతారెడ్డి, నగర పార్టీ అధ్యక్షులు మామిడాల మధు, కార్పొరేటర్లు శ్రీకాంత్‌రెడ్డి, సుజాత, బీసీ బాబు స్కూల్ మేనేజ్‌మెంట్ చైర్మన్ సురేష్, డివిజన్ క్లస్టర్లు శ్రీనివాసులు నాయుడు, బాలాజీ, ప్రెసిడెంట్లు సాయిరాం, పెంచల్ చౌదరి, ప్రవీణ్ శంకర్, టీడీపీ ముఖ్యనేతలు, కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా 'ఆనం' 74వ జన్మదిన వేడుకలు



**మర్రిపాడు, జులై10, ప్రభాతవార్త:**మండల కేంద్రమైన మర్రిపాడులోని అభయాంజ నేయస్వామి ఆలయంలో రాష్ట్ర దేవా దాయ -ధర్మాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి 74వ జన్మదిన వేడుకలను ఆత్మకూరు ఎఎంసి చైర్మెన్ ఆరికట్ల జనార్ధన్‌నాయుడు , మండల టిడిపి కన్వీనర్ దేవరాల గంగాధర్‌యాదవ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆయురారోగ్యాలతో , సుఖసంతోషాలతో జీవించాలని భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈసందర్భంగా కేక్ కట్‌చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో జిల్లా మాజీ టిడిపి ఉపాధ్యక్షుడు గాలిబోయిన లక్ష్మీనారాయణ, భీమవరం సొసైటీ చైర్మెన్ యర్రమల చిన్నారెడ్డి, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి భూమిరెడ్డి నారాయణరెడ్డి, టిడిపి బిసి సెల్ అధ్యక్షుడు గుర్రం నాగేశ్వరరావ్, టిడిపి ఉపాధ్యక్షులు హజరత్‌బాబు, టిడిపి మండల మైనార్టీ నాయకులు సయ్యద్ గౌస్‌బాషా, మండల బిసి సెల్ మాజీ అధ్యక్షుడు ఎలగాల వెంకటేశ్వర్లు, చుంచులూరు గ్రామ టిడిపి అధ్యక్షుడు కె.విజయభాస్కర్ , మాజీ సర్పంచ్ పొట్టం శ్రీనివాసులురెడ్డి, టిడిపి నాయకులు గంగినేని శ్రీనివాసులునాయుడు, మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాల్‌టెక్నిక్ స్పాట్ అడ్మిషన్లు ప్రారంభం



**కావలిరూరల్, జులై10, ప్రభాతవార్త:**వెబ్ కౌన్సిలింగ్‌ద్వార పాలిటెక్నిక్ అడ్మిషన్లు మొదటిదశ పూర్తయిందని రండవదశ స్పాట్ అడ్మిషన్‌స ప్రక్రియ త్వరతో మొదలు కానున్నవని మొదటిదశలో అడ్మిషన్‌అయిన వారికి పాలిటెక్నిక్ క్లాసులు ప్రారంభమైనాయని కావలి,రుద్రకోట ప్రభుత్వ పాలెటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ సుశీల్‌కుమార్‌ప్రియ గురువారం తెలిపాడు. ఈసందర్భంగ ఆయన మాట్లాడారు. మొదటిదశ తర్వాత మిగిలిన సీట్లన్ని రెండో కౌన్సిలింగులో స్పాట్ అడ్మిషన్లద్వార బర్తీచేయడం జరుగుతుందని చెప్పారు. కావున పదవతరగతి ఉత్తీర్నులు, ఇంటర్‌మీడియట్(పాస్ ఫెయిల్)లేద ఐటిఐ ఉత్తీర్ణులైనవారందరు స్పాట్ అడ్మిషన్‌ద్వార ప్రభుత్వ పాల్‌టెక్నిక్ కావలిలో చేరడానికి ఈఅవకాశాన్ని ఉపయోగిం చుకోవాలని వివరించారు. పాల్‌టెక్నిక్(ఇంజనీరింగ్ విద్య)చదవాలనుకొనే విద్యార్దులకు చక్కటి అవకాశమని తెలిపారు. స్పాట్ అడ్మిషన్ ధరఖాస్తులు ప్రిన్సిపల్ కార్యాలయంలో అందుబాటులో వున్నాయని చెప్పారు. ఇతర వివరాలకోసం 9440394524,7981307400సెల్ నంబర్‌లను సంప్రదించాలని కోరారు.

## నేడే డయల్ యువర్ ఆర్‌టిసి డిఎం



**కావలిరూరల్, జులై10, ప్రభాతవార్త:**నేడే డయల్ యువర్ ఆరటిసి డిఎం కార్యక్రమం శుక్రవారం ఉదయం 11గంటలనుంచి 12గంటల వరకు నిర్వహిస్తున్నట్లు ఎపిఎస్ ఆర్‌టిసి కావలి డిపో మేనేజర్‌రాపూరు శ్రీనివాసులు గురువారం తెలిపాడు. ఈసందర్భంగ ఆయన మాట్లాడారు .ప్రజలు, ప్రయాణికులు సమస్యలను వీలైనన్ని పరిశీలించి వెంటనే పరిష్కరిస్తామని తెలిపాడు. గత డయల్ యువర్‌డిఎం కార్యక్రమాలలో తమ దృష్టికి వచ్చిన సమస్యలను దాదాపు అన్నింటిని పరిష్కరించామని వివరించారు. తమ డిపో పరిదిలోని కావలి,జలదంకి ,కలిగిరి, బోగోలు, కొండాపురం,దగదర్తి ప్రాంతాల్ర ప్రజలు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజలు ,ప్రయాణీకుల సమస్యలు సూచనలు 9959225643 నంబర్‌కు ఫోన్‌చేసి తెలుపాలన చెప్పారు.

## సోమశిలలో ఘనంగా గురుపౌర్ణమి



**అనంతసాగరం, జులై10, ప్రభాతవార్త:** మండలంలోని సోమశిలలో శ్రీకోదండరామస్వామి దేవాలయంలో గురువారం గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఉభయకర్తలుగా దాతారం రామారావు-శాంతమ్మలు వ్యవహరించారు. ఆలయ అర్చకులు శర్మ షిరిడి సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బిఎల్‌ఒలకు శిక్షణా కార్యక్రమం



**ఆత్మకూరు, జులై10, ప్రభాతవార్త:** ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయంలో మండల స్థాయి బిఎల్‌ఒలకు ఒక్కరోజు శిక్షణా శిబిరాన్ని గురువారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు మండల పరిధిలోని అన్ని గ్రామాల నుండి బిఎల్‌ఒలు హాజరయ్యారు. ఈశిణాకార్యక్రమంలో కొత్తగా ఓట్లు నమోదు, ఓటు కార్డు లో మార్పులు చేర్పులు, చనిపోయిన వారి ఓట్ల తొలగింపు, ఓట్లకు సంబంధించిన అనేక రకాలైన సమస్యలు, పరిష్కారాల గురించి శిక్షణా కార్యక్రమంలో బిఎల్‌ఒలకు శిక్షణనిచ్చారు. ఈసందర్భంగా బిఎల్‌ఒలకు తహసిల్దార్ పద్మజాకుమారి సర్టిఫికేట్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఎన్‌టి లతిత , ఆర్‌ఐ కొండయ్య, విఆర్‌ఒలు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత స్థానం అధిరోహించాలి



**చేజర్ల, జులై 10, ప్రభాతవార్త :** విద్యార్థులు చిన్నప్పటి నుంచే విద్యతో పాటు క్రమశిక్షణ అలవాటు చేసుకుంటే ఉన్నత స్థానాన్ని అధిరోహించవచ్చని లుంబిని పాఠశాల కరస్పాండెంట్ బి. రామయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా చేజర్ల మండలంలోని బోడుపాడు సమీపంలో ఉన్న లుంబిని ప్రైవేటు పాఠశాలలో గురువారం మెగా పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బి.రామయ్య హాజరై అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల దశ నుండి విద్యుత్‌తో పాటు క్రమ శిక్షణ అలవాటు చేసుకోవడం చాలా ముఖ్యమన్నారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకుని ఆ లక్ష్య సాధనకు కృషి చేయాలన్నారు. సమాజంలో విద్యకు ఎంతో ప్రాముఖ్యత ఉందని విద్య లేనటువంటి వారికి సమాజంలో గౌరవం ఉండదన్నారు. విద్యార్థులకు తల్లిదండ్రులు సెల్ ఫోన్‌కు దూరంగా ఉంచాలని కోరారు. ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా తమ పిల్లల మీద దృష్టి సారించాలని తెలియజేశారు. అంతకముందు ఉపాధ్యాయులను తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. పలు సాంస్కృతి కార్యక్రమాలు పాఠశాలలో నిర్వహించారు. ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని కాపాడుకునేందుకు ఒక మొక్కను నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పాఠశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమావేశం



**చేజర్ల, జులై 10, ప్రభాతవార్త :** చేజర్ల మండలంలోని ఎన్‌వి కండ్రిక ప్రాథమిక ఉన్నత పాఠశాలలో గురువారం మెగా పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. తల్లికి వందనం కార్యక్రమం ద్వారా విద్యార్థులు వారి తల్లులకు పాద సేవ చేయడం జరిగింది. విద్యార్థులు తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేశారు. పాఠశాల అభివృద్ధిపై తల్లిదండ్రులు సూచనలను సలహాలు అందించారు. తల్లిదండ్రులకు క్రీడా పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులు ఏర్పాటుతో పాటు ఉత్తమ ఉపాధ్యాయులు ఉన్నారని తెలిపారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి లక్ష్యాలను చేరుకోవాలని కోరారు. విద్యార్థులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులను గౌరవించాలని తెలియజేశారు. ఉపాధ్యాయులు వారి విలువైన సందేశంను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రమణారెడ్డి, ఉపాధ్యాయులు ఎన్.రమణయ్య, చిట్టిబాబు, మస్తాన్ భాష, పెంచలయ్య, విద్య కమిటీ చైర్మన్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ గురుకులంలో తల్లితండ్రుల సమావేశం



**కావలి రూరల్, జులై10ప్రభాతవార్త :** కావలిలోని వెంగళరావు నగర్‌లో వున్న గిరిజన సంక్షేమ బాలుర పాఠశాలలో బుధవారం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో తల్లితండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ప్రిన్స్‌పాల్ ఎన్.శ్యామ్ సుధాకర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో విద్యార్థుల అభ్యాసనా సామర్థ్యం, ప్రవర్తన, తదితర అంశాలపై తల్లితండ్రులతో సమావేశం నిర్వహించారు. అనంతరం పాఠశాల ఆవరణలో పేరెంట్స్‌తో మొక్కలు నాటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 26వ వార్డు ఇంచార్జ్ జి.వెంకటేశ్వర్ల నాయుడు, విశ్రాంత వసతి గృహ సంక్షేమాధికారి షేక్ ఖాధర్ భాషా, సామాజిక కార్యకర్తలు మాలకొండా రెడ్డి, డి. సుబ్బారావు, ఎస్‌యమ్‌సీ ఛైర్మన్ మీనాక్షీ, వైస్ చైర్మన్ కళ్యాణ్, తదితరులు హాజరై మాట్లాడారు. గురుకుల పాఠశాలలో మంచి క్రమశిక్షణ, శ్రద్ధతో చదువుచూ మంచి పలితాలను విద్యార్థులు సాధించాలని కోరారు. తల్లి తండ్రులు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలు సద్వినియోగయం చేసుకోని పిల్లలను బాగా చదివించి ఉన్నత స్థితికి చేరుకునేలా చేయాలన్నారు. కలలు కనండి..కలలు సాకారం చేసుకోండి అనే క్షిపణి శాస్త్రవేత్త అబ్దుల్ కలాం నినాదం విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎక్కడ విద్య విరాజిల్లుతుందో అక్కడ అభివృద్ధి మెరుగుపడుతుందని తెలిపారు. తదుపరి పలు విభాగాలలో పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు పంపిణీ చేశారు.

## వెంగళరావు నగర్ హెల్త్ సెంటర్‌లో వైద్య శిబిరం



**కావలి రూరల్, జులై10ప్రభాతవార్త :** కావలి వెంగళరావు నగర్ అర్బన్ హెల్త్ సెంటర్‌లో బుధవారం డాక్టర్ రామ్ సెంటర్ విశ్వోదయ ఆధ్వర్యంలో వైద్యశిభిరం నిర్వహించారు. పి.హెచ్.సి. వైద్యులు డాక్టర్ యం.మహేష్ పలవురుకి వైద్య పరిక్షలను నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సురక్షిత కాన్పులు జరగాలని తల్లి,బిడ్డ ఆరోగ్యంగా వుండాలని అందుకు ప్రభుత్వం అంగన్‌వాడీల ద్వారా అందించే పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. తల్లిబిడ్డ ఆరోగ్యం తమ భాద్యతని తెలిపారు. అనంతరం డాక్టర్ రమ్ సెంటర్ విశ్వోదయ వారు కాల్షియం ఐరన్ పోలిక్ యాసిడ్ సిరప్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామ్ సెంటర్ ఛైర్మన్ దొడ్ల మనోహర్ రెడ్డి, డైరెక్టర్ కూనం తాతి రెడ్డి, సామాజిక కార్యకర్త ముడిగండ్ల మాలకొండా రెడ్డి, కమ్యూనిటీ ఆర్గనైజర్ ప్రసాద్, ఎ.ఎన్.యంలు ఆషా వర్కర్లు, పలువురు గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

## భక్తులతో కిక్కిరిసిన సాయిబాబా మందిరాలు



**కావలిరూరల్, జులై10, ప్రభాతవార్త:**గురుపౌర్ణమి సందర్భంగ కావలి పట్టణ మరియు పరిసర ప్రాంతాల్లోని పలు సాయిబాబా మందిరాలు గురువారం భక్తులతో కిక్కిరిసి పోయాయి. ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విశేష పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. పలు ఆలయాలలో గ్రామోత్సవం పల్లకి సేవలు చేపట్టారు. ఆలయ కమిటి భాద్యులు భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.

## కన్యకాపరమేశ్వరి అమ్మవారికి సారె సమర్పణ



**కావలిరూరల్, జులై10, ప్రభాతవార్త:**కావలి శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారికి 102 గోత్ర నామాలతో సలిబిడి తట్టలు, సారె తట్టలు పట్టుకొని కావలి శ్రీప్రసన్న వెంకటేశ్వర భజనమండలి మహిళలచే కావలిలోని బృందావనం బజారునంచి శోభా యాత్రతో శ్రీకన్యకాపరమేశ్వరి అమ్మవారికి సారె సమర్పించారు. ఈకార్యక్రమంలో లలిత సహస్రనామాలు అన్నమాచార్య కీర్తనలు పురదరదాసు కీర్తనలుపాడి పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థాన కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి



**కోవూరు జులై 10 ప్రభాతవార్త :** ప్రాథమిక దశ నుంచి ప్రతి విద్యార్థి మహనీయులను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని జిల్లా పరిషత్ సీఈవో మోహన్‌రావు అన్నారు. కోవూరులోని పచ్చిపాల రామ నాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల సమావేశ మందిర ప్రాంగణంలో గురువారం నిర్వహించిన మెగా పేరెంట్-టీచర్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్‌లో ఇరువురు మహిళలు పోషించిన పాత్ర చరిత్ర పుటల్లో నిలిచిపోతుందన్నారు. ఇటువంటి వారిని విద్యార్థినులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. నైతిక విలువలతో కూడిన విద్య కేవలం ప్రభుత్వ పాఠశాలలోనే సాధ్యమన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో విద్యాశాఖలో నూతనమైన మార్పులు వచ్చాయని, ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. తల్లిదండ్రులు కూడా తరచుగా పాఠశాలకు వచ్చి విద్యార్థులకు సంబంధించిన ప్రోగ్రెస్‌ను తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోఫియా కిరణ్మయి ఈ పాఠశాలలో మంచినీటికి ఇబ్బందిగా ఉందని , అదేవిధంగా నైట్ వాచ్‌మెన్, అటెండర్ లేరని సీఈవో దృష్టికి తీసుకువచ్చారు. ఇందుకు ఆయన స్పందిస్తూ జిల్లా పరిషత్ చైర్మన్‌తో మాట్లాడి బోర్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, మండల విద్యాశాఖ అధికారులు రహీమ్, వై. చెంచులక్ష్మమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు కె. సుధాకర్‌రెడ్డి, ఇంతా మల్లారెడ్డి, పాఠశాల ప్రదానోపాధ్యాయిని సోఫియా కిరణ్మయిలు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులకు నిర్వహించిన పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు.

## సామాజిక భద్రత పథకాలపై అవగాహన చేసుకోవాలి



**కోవూరు జులై 10 ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా సహకార బ్యాంక్ పరిధిలో సహకార బ్యాంకుల్లో అమలు చేస్తున్న సామాజిక భద్రత పథకాలపై ప్రజలు పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలని కోవూరు సహకార బ్యాంక్ మేనేజర్ పి. లక్ష్మీసునీత అన్నారు. కోవూరు మండలం లేగుంటపాడు గ్రామంలో సచివాలయంలో గ్రామస్థాయి జనసురక్షా కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ భీమా పథకాలపై రైతులకు, ఖాతాదారులకు అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన పథకంలో సంవత్సరానికి 436 రూపాయలు మాత్రమే చెల్లిస్తే ఏ కారణంతో అయినా మరణించిన వారికి 2 లక్షల వరకు బీమా సౌకర్యం ఉంటుందన్నారు. 18 సంవత్సరాల నుంచి 50 సంవత్సరాల మధ్యగల ఖాతాదారులకు మాత్రమే ఇది వర్తిస్తుందన్నారు. అదేవిధంగా ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన పథకం కింద వార్షిక ప్రీమియం కేవలం 20 రూపాయలు మాత్రమే చెల్లిస్తే ఏమైనా ప్రమాదాల వరకు అంగవైకల్యం సంబధించినా , మరణించినా లక్ష నుంచి 2 లక్షల వరకు బీమా అందుతుందన్నారు. ఇందుకు 18 నుంచి 70 వయస్సు గల సేవింగ్ ఖాతాదారులు మాత్రమే అర్హులన్నారు. ఇటువంటి మంచి ప్రయోజనాలు ఉన్న కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలను ఖాతాదారులు పూర్తిస్థాయిలో సద్వినరియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సహకార బ్యాంక్ ఉద్యోగులు టి. బాబు, లక్ష్మిలు ఉన్నారు.

## భయపడే పరిస్థితి నల్లపరెడ్ల రక్తంలో లేదు



**కోవూరు జులై 10 ప్రభాతవార్త :** నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి కుటుంబం ఎప్పుడూ కూడా భయపడదని, భయపడేది తమ రక్తంలో లేదని మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి అన్నారు. నెల్లూరులోని ఆయన నివాసంలో గురువారం మాట్లాడుతూ ఈ నెల 7వ తేది జరిగిన సంఘటన ప్రతి ఒక్కరికీ విధితమే అన్నారు. నడమంత్రపు సిరి రాజమాత మా కుటుంబంపై లేఉనిపోని తప్పుడు ఆరోపణలు చేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు జిల్లాలో ఎప్పటికీ జరగని సంఘటనలు ప్రస్తుతం జరుగుతున్నాయని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. నన్ను అరెస్టు చేసి జైలులో పెట్టినా భయపడే పరిస్థితి లేదన్నారు. తన ఇంటిపై దాడి చేసిన వారు ఎవరో.. దాడి చేయించిన వారెవరో జిల్లా ప్రజలకు తెలుసన్నారు. తన చెయ్యి బాగాలేక చెన్నై ఆస్పత్రికి వెళ్తే ప్రసన్న భయపడి పారిపోయాడు అని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. తాను ఫిర్యాదు చేసి మూడు రోజులు గడుస్తున్నా ఇంతవరకు కేసు కట్టలేదంటే పోలీసులపై ఎవరి ఒత్తిడి ఉందో అర్థమవుతుందన్నారు. తన ఇంటిపై దాడి చేసిన వారు ముఖ్యంగా నలుగురు రాజకీయ నాయకులు ఉన్నారని, ఆ సమాచారం తన దగ్గర ఉందని, పోలీసులు విచారించి వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు రజత్‌కుమార్‌రెడ్డి, ఎం. శ్రీనివాసులురెడ్డి, అనూప్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, డాక్టర్ అల్తాభక్షు, శ్రీనివాసులు, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, సంపూర్ణ, తదితరులు ఉన్నారు.

**– ప్రసన్నను పరామర్శించిన బీజేపీ నేత కర్నాటి ఆంజనేయరెడ్డి**

మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిని ఆయన నివాసంలో గురువారం బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కర్నాటి ఆంజనేయరెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటిపై దాడిని తీవ్రంగా ఖండించి ఇటువంటి చర్యలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు.

## ఘనంగా సన్మానం



**కోవూరు, జులై 10ప్రభాతవార్త :** కోవూరులోని జాతీయ రహదారిలో వెలసి ఉన్న షిరిడీ సాయి మందిరంలో 23వ గురుపూర్ణిమ సప్తాహ మహోత్సవాలు గురువారం ముగిశాయి. షిరిడీ సాయి మందిర అభివృద్ధికి పూర్తిస్థాయిలో సహకరిస్తున్న మన్నెమాల రవిచంద్రారెడ్డి , జ్యోతి దంపతులకు ఆలయ వ్యవస్థాపక ట్రస్టీలు పచ్చిపాల గోపాల్‌రెడ్డి, పచ్చిపాల సుజాతల ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి సన్మానం చేశారు. అదేవిధంగా నెల్లూరు కూరగాయల మార్కెట్ చైర్మన్ కె. తాతిరెడ్డిని కూడా ఆలయ మర్యాదలతో సత్కరించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజింగ్ ట్రస్టీ పచ్చిపాల సుజాత, ఫౌండర్ ట్రస్టీ పచ్చిపాల గోపాల్‌రెడ్డి, ఆలయ ధర్మకర్తలు పచ్చిపాల రాధాకష్ణారెడ్డి, పచ్చిపాల మల్లికారనరెడ్డి, భక్తులు ఉన్నారు.

## జె.వి.వి చే దివ్యాంగ విద్యార్థికి స్కాలర్‌షిప్



**కావలి రూరల్, జులై10ప్రభాతవార్త :** కావలి పట్టణంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో వున్న మండల భవత సెంటర్‌లో పదవ తరగతి 2025లో ఉత్తీర్ణత సాధించిన దివ్యాంగ విద్యార్థి మనోహర్‌కు బుధవారం మెరిట్ స్కాలర్‌సిప్‌ను జ్ఞానవిజ్ఞాన వేదక ఆధ్వర్యంలో ఆందజేశారు. కావలి డివిజన్ ఉప విద్యాశాఖాధికారి యం. హరిప్రసాద్ చేతుల మీదుగా ఈ స్కాలర్‌షిప్‌ను ఆందజేశారు. భవిష్యత్‌లో ఇంకా బాగా కష్టపడి చదివి ఉన్నత స్థానంలో నిలవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కావలి మండల విద్యాశాఖాధికారి 2 వెంకట సుబ్బయ్య, జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పేరిశెట్టి మాధవ రావు, పి.డి చిరంజీవి, కావలి పట్టణ జ్ఞానవిజ్ఞానన వేదిక ప్రధాన కార్యదర్శి గాదిరెడ్డి హరనాధ్, కోశాధికారి టి.సుబ్బరామ శర్మ, జె.వి.వి సభ్యులు యం. రమణయ్య,బి.శ్రీనివాసులు, సుధాకర్, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## భారీ మెగా జాబ్‌మేళా ఏర్పాటుకు రూపకల్పన



ఆత్మకూరు, జులై10, ప్రభాతవార్త: ఆత్మకూరు ప్రాంత నిరుద్యోగ యువత ఉద్యోగ, ఉపాది అవకాశాల కోసం రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రత్యేక చొరవతో ఆగస్టు మాసంలో పెద్ద ఎత్తున మెగా జాబ్‌మేళాను నిర్వహించేందుకు అధికారులు కార్యాచరణ సిద్ధం చేశారు. గతంలో నిర్వహించిన జాబ్‌మేళాలో అనేక మంది యువత మోసపోయిన విషయాన్ని సమగ్రంగా పరిశీలించిన మంత్రి ఆనం ఆత్మకూరు వేదికగా నిర్వహించే ఈ మెగా జాబ్‌మేళాను పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రనత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నారు. నిరుద్యోగులుగా ఉన్న యువత వారి దరఖాస్తులను నేరుగా సిఎం డాష్‌బోర్డు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి లింక్ అయ్యే విధంగా క్యు ఆర్ కోడ్‌ను విడుదల చేసి ఈ దరఖాస్తుల డేటాను లింక్ చేయడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో ప్రవేటు కంపెనీల్లో యువతకు పూర్తిస్థాయి భద్రత లభించేలా కార్యక్రమాన్ని చేపట్టబోతున్నారన్నారు. ఈమేళా కోసం వేదికను స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారి పావని , మున్సిపల్ కమీషనర్ గంగాప్రసాద్‌ల ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి ఖయ్యాం , రీజనల్ ప్లేస్‌మెంట్ అధికారిణి కిరణ్మయి, నెల్లూరు జిల్లా ప్లేస్‌మెంట్ అధికారి జనార్ధన్, స్థానిక ఐటిఐ , పాలిటెక్నిక్ కళాశాలల ప్రిన్స్‌పాల్స్, చెన్నై ఎంఎబిఐఐ గ్రూప్ కంపెనీ హెచ్, బిజినెస్ హెడ్ స్వామినాథన్, కన్నన్ పరిశీలిం చారు. ఈకార్యక్రమంలో డిఆర్‌డిఓ మాజీ చైర్మెన్, సైటింట్ శ్రీనివాసులు, కుడుముల సుధాకర్ పాల్గొన్నారు. ళీళీళీ

## నారాయణ స్కూల్ లో మెగాపేరెంట్ ,టీచర్స్ మీటింగ్




**బుచ్చి జులై 10 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెంలోని నారాయణ పాఠశాల నందు ఏజీఎం రవివర్మ కో-ఆర్డినేటర్ రాఘవరెడ్డి ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ ఇస్మాయిల్ నేతృత్వంలో మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ నిర్వహించారు. ఇందులో ప్రిన్సిపల్ ఇస్మాయిల్ మాట్లాడుతు రాష్ట్ర మంతా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమాన్ని నారాయణ పాఠశాలలో కూడా ఘనంగా నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపల్ తెలిపారు. ఇందుకు గాను విద్యార్థుల యొక్క తల్లిదండ్రులను పాఠశాలకు పలిపించి విద్యార్థుల తల్లిదండ్రుల యొక్క ప్రాధాన్యతను తెలుపుతు తల్లికి వందనం కార్యక్రమాన్ని చేపట్టామని ఇందు ప్రతి విద్యార్థి తమ తల్లి పాదాలకు పుష్పాలను సమర్పించి ఆశీర్వాదం తీసుకున్నారని తెలిపారు. తరువాత పాఠశాల అకడమిక్ విద్యా విదానంలోని మెళుకువలను తల్లిదండ్రులతో చర్చించడం జరిగిందని చెప్పారు. అనంతరం మహిళలను పాఠశాల ప్రాంగణంలో లెమన్ అండ్ స్పూన్ ,రంగోలి ఆటలను, తండ్రులకు టగ్ఆఫ్‌వార్ వాలిబాల్ క్రీడలను ఎంతో ఉత్సహాన్ని కనబరస్తు ఆసక్తికరంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటి తహసిల్దారు బి .బాగ్యలక్ష్మీ విచ్చేశారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతు పిల్లలను ప్రయోజకులుగా చేయాలంటే ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల పాత్ర కూడా ఎంతో ఉందని తెలిపారు. అంతే కాకుండా డాక్టర్ ఇంజనీర్,లాయర్,పోలీస్, శాస్త్రవేత్తలు, ఇలా అందరిని తీర్చిదిద్ది సమాజానికి అందిస్తున్న ఏకైక సాధనం ఉపాధ్యాయులేనని వారి యొక్క గొప్ప తనాన్ని తెలియజేశారు. అనంతరం విద్యార్థుల చేత మొక్కలు నాటించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిఫల్ ఇస్మాయిల్,ఎం,కృష్ణమోహన్, ఎడి రాజశేఖర్, పదోతరగతి ఇంచార్జి మురళీరాజ్, విపి సుజాత, సుహాసిని, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్ధిని, విద్యార్థులు పాల్గోని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## పెనుబల్లి మెయిన్ పాఠశాలలో తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం



**బుచ్చి జులై 10 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పెనుబల్లి మెయిన్ నందు గురువారంతల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. పాఠశాల ప్రదానో పాధ్యా యులు వై.నాగమణి అద్యక్షతన అట్టహాస ంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డాక్టర్ చీదరాల చెన్నయ్య చే ప్రదర్శింపబడిన ఇంద్రజాలం ఆహుతలను ఆశ్చర్యానందానికి గురి చేసింది. విద్యార్థులు కేరింతలు కొట్టారు. ఈకార్యక్రమానికి విట్నెస్‌గా రామకృష్ణ వ్యవహారించారు. ముఖ్య అతిథిగా ఎంపిటిసి సభ్యులు చేవూరు వినయ్‌నారాయణ ,పంచాయితీ కార్యదర్శి ఈశ్వరమ్మ, పాఠశాల చైర్మన్ కోసూరు అమల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు,ఉపాధ్యాయులు, ఎం.మాదవరావు, బొట్టా భవానీ, అల్లం శ్రీనయ్య, స్వీపర్ మీరమ్మ, ఎండిఎం వర్కర్ శేషమ్మ,స్టూడెంట్స్ తదితరులు పాల్గోన్నారు.

## విద్యతోనే ఉన్నత శిఖరాలు

**– పేరెంట్స్‌డే సభలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర**



**తోటపల్లిగూడూరు, జులై 10, ప్రభాతవార్త :** తోటపల్లిగూడూరు మండలం కోడూరు బాబా సాహెబ్ అంబేద్కర్ బాలికల గురుకుల కళాశాల చెన్నపల్లిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులు తల్లిదండ్రులతో ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధులుగా రాష్ట్ర టీడీపీ కార్యదర్శి బొమ్మి సురేంద్ర హాజరయ్యారు. ఈ ంసదర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యామంత్రి నారా లోకేష్ ద్వారా విద్యా వ్యవస్థలో నూతన మార్పుల ద్వారా కాంప్లెక్స్ పాఠశాలల్లో ప్రతి సబ్జెక్టుకు ఒక ఉపాధ్యాయుని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యార్థులు భాగా చదివి ఉన్నత స్థితికి ఎదగాలన్నారు. సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మంత్రిగా కోడూరు గురుకుల బాలికల కళాశాల ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కళాశాలకు ఎంతో గుర్తింపు వచ్చిందని, బైపీసీ, ఎంపీసీ ఇతర పాఠ్యాంశాల ద్వారా బాలికలు అధిక మార్కులు సాధించారన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ విజ్ఞప్తి మేరకు కళాశాలలో హైలోల్టేజి సమస్య, శరత్ హేచరీ ద్వారా విడుదలవుతున్న కాలుష్యం ద్వారా విద్యార్థులకు తాగునీటి ఇక్కట్లు ఇతర సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. తల్లులకు పాద పూజ చేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎస్తేరమ్మ, చెన్నపల్లిపాలెం మెచ్ఎం రావినూతల సాయి ప్రసాద్, మాజీ ఎంపీటీసీ బైనబోయిన శ్రీనివాసులు, తిరుపతి పార్లమెంటరీ బీసీ సంఘం అధ్యక్షులు ఆవుల మునిరత్నం, పొలంరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ ఆత్మకూరు ఠాగూర్, ఊటుకూరు అవినాష్, కైలాసం రాజా, తెలుమేటి ఉదయ్, కావలి విజయ్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్ పనులను పరిశీలించిన చల్లా



**వింజమూరు, జులై 10, ప్రభాతవార్త :** వింజమూరులోని తహశీల్దార్ కార్యాలయం సమీపంలో శరవేగంగా జరుగుతున్న అన్న క్యాంటీన్ భవన నిర్మాణ పనులను ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు గురువారం నాడు తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ క్యాంటీన్ నిర్మాణ పనులను దగ్గర ఉండి పరిశీలించారు. సందర్బంగా ఆయన మాట్లాడుతూ సకాలంలో భవన నిర్మాణం పూర్తి చేసి అందజేయాలన్నారు. ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని తెలిపారు.

## శ్రీసరస్వతీ పాఠశాలలో ఘనంగా తల్లిదండ్రుల సమావేశం



**వింజమూరు, జులై 10, ప్రభాతవార్త :** వింజమూరులోని శ్రీ సరస్వతీ ఇంగ్లీషు మీడియం ఉన్నత పాఠశాల నందు గురువారం మెగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం వేడుకగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల వ్యవస్థాపకులు పీవీ కృష్ణారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో తల్లిదండ్రులకు బిడ్డల చదువు సంస్కారం విషయంలో పెద్ద ఛాలెంజ్‌గా మారిందన్నారు. తల్లిదండ్రులు విద్యార్థులను పాఠశాలల్లో చదివించేందుకు వేలాది రూపాయలు ఖర్చు చేస్తున్నప్పటికి వారి ఆరోగ్యం పట్ల శ్రద్ద వహించాల్సి ఉంది. సమయానికి గమనిస్తూ శ్రద్దగా ఉండాల్సిన పరిస్థితులు ఉన్నాయన్నారు. అదే విధంగా నాడు పాఠశాలలో విద్యార్థులు ఎంతో క్రమశిక్షణతో మెలిగే వారని నేడు విద్యార్థులు దారి తప్పుతున్నారన్నారు. దానిని తల్లిదండ్రులు బాధ్యత వహించి తమ బిడ్డలను సరైన మార్గంలో నడిచే విధంగా చేయాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. అలాగే మార్కులు ప్రామాణికంగా తీసుకోకుండా విద్యార్థి జ్ఞానంపై అతని మేథస్సును అర్ధం చేసుకోవాల్సిన పరిస్థితి ఈనాడు ఉందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోలు అంకిరెడ్డి మాట్లాడుతూ మా పాఠశాల స్థాపించి సుమారు 25 సంవత్సరాలు అవుతుందని అప్పటి నుండి ఎంతో ఉపాధ్యాయులు శ్రమపడి విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మా పాఠశాల విద్యార్థులు నేడు ఎంతో మంది ఉన్నత స్థాయిలో ఉత్తమంగా ఉద్యోగాలను నిర్వహిస్తూ తమ జీవితాలను సుఖమయంగా గడుపుతున్నారన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల కోపతాపాలు చూపకుండా ప్రేమానురాగాలతో దగ్గరకు తీసుకొని వారిలో తల్లి ప్రేమను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. బిడ్డ ఎలాంటి దారి తప్పుతున్న వైనాన్ని గమనిస్తూ తమదైన శైలిలో విద్యార్థులను మంచితనంతో మనసును మార్చాలన్నారు. పాఠశాలలో అతని పాఠ్యాంశాలలో మార్పులు తగ్గినప్పటికి అతని యొక్క మానసిక పరిస్థితిని అర్థం చేసుకొని కోపాన్ని చూపకుండా నేర్పరితనంగా అర్థమయ్యే విధంగా తదుపరి చదువుపై దృష్టి పెట్టే విధంగా చెప్పాలన్నారు. అప్పుడే విద్యార్థి తల్లిదండ్రులు పట్ల ప్రేమానురాగాలు కలిగి నియమబద్దంగా ఉంటారన్నారు. అలాంటి విద్యార్థులే ఉన్నత స్థాయికి చేరుకుంటారని తెలిపారు. తదుపరి తల్లిదండ్రులు పాఠ్యాంశాల ఉపాధ్యాయులతో తమ పిల్లల స్థితిగతులను గురించి చర్చించారు. పిల్లవాడు చదువులో పెద్దగా ఉండేలా క్రమశిక్షణగా మెలిగేలా చూడాలని తెలిపారు. పాఠశాలలో అవసరమైన సౌకర్యాలను కల్పించాలని యాజమాన్యానికి సూచించారు. తదుపరి కార్యక్రమంలో భాగంగా తల్లిదండ్రులు పాదాలకు పిల్లలు పాదాభివందనం చేసి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. అదే విధంగా అమ్మకు మొక్క అను కార్యక్రమంలో భాగంగా పిల్లల చేత తల్లిదండ్రులకు ఒక్క మొక్కను అందజేయించారు. ఈ మొక్కను జాగ్రత్తగా పెంచి పెద్ద చేయాల్సిన అవసరం ఉందన్నారు. అందుకు కారణం ప్రస్తుతం పరిస్థితుల్లో వాతావరణంలో సమతుల్యం లోపిస్తుందని, దానిని పూడ్చేందుకు ప్రతి మనిషి ఒక మొక్క నాటాలని ఆ మొక్కలను అందిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బోగోలులో ఘనంగా గురుపౌర్ణమి ఉత్సవాలు



**బిట్రగుంట జులై 10 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన బోగోలులో గురువారం గురు పౌర్ణమి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు బోగోలు రాజ వీధిలోని స్వర్గీయ అమర బచ్చు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.అలాగే విశ్వనాథరావుపేటలోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలోను,పాత బిట్రగు ంట ద్వారకా నగర్ లోని శ్రీ శేష సాయి మందిరంలోనూ గురు పౌర్ణమి ఉత్సవాలు జరిగాయి.ఆయా మంది రాల్లో అన్నదాన కార్యక్రమాలతో పాటు శ్రీ సాయిబాబా గ్రామోత్సవాలు కూడా నిర్వహించారు.ఈ కార్య క్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యోగా కేంద్రాన్ని ప్రారంబించిన ఎమ్మెల్యే



**కావలి రూరల్,జులై10ప్రభాతవార్త :** కావలి పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవస్థానంలో యోగా కేంద్రాన్ని గురువారం కావలి ఎమ్మెల్యే దగ్గుమాటి వెంకట క్రిష్ణా రెడ్డి ప్రారంబించారు. గురుపౌర్ణమి సందర్భంగా ముందుగా వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవిని దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. కావలి నియోజకవర్గంలోని ప్రజలందరూ సంతోషంగా వుం డాలని ఆయన పూజలు నిర్వహించారు. అనంతరం యోగా గురువులతో కలసి యోగా కేంద్రాన్ని ప్రారంబించారు. యోగా గురువులు గోపాల్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, సావిత్రీలు యోగాపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు ప్రతి నిత్యం యోగా చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంగా వుంటారని వారు తెలిపారు. ప్రతి రోజు ఉదయం 6 గంటల నుండి 7.30 వరకు యోగా నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. ప్రతి ఒక్కరు ఈ యోగా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే దగ్గుమాటి వెంకట క్రిష్ణా రెడ్డి పిలుపునిచ్చారు.

## బీఎల్‌వోలకు ఓటర్లు సహకరించాలి




**కోవూరు జులై 10 ప్రభాతవార్త :** ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు త్వరలో స్పెషల్ ఇంటెన్సివ్ రీజన్ జరగనున్నదని, దీనిని దృష్టిలో పెట్టుకుని బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి ఓటరు లిస్టులను పరిశీలన చేపట్టాల్సిన అవసరం ఉందని తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య అన్నారు. కోవూరులోని మండల పరిషత్ కార్యాలయంలో బీఎల్‌వోలకు గురువారం శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు లిస్టులో ఏమైనా తప్పు ఒప్పులు ఉంటే ప్రస్తుతం ఈ రివిజన్‌లో వాటిని సరిదిద్దుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా ప్రతి బీఎల్‌వో వారికి కేటాయించిన కేంద్రాల పరిధిలో ఇంటింటికీ వస్తారని, వారిచ్చే ప్రొఫార్మాలో మీ ఫొటోలు కూడా అతికించి ఇవ్వాలన్నారు. ఓటరు లిస్టుకు సంబంధించి అడ్రెస్ మార్చాలంటే ఫామ్ 8లో పూర్తి చేసి దానిని అందజేయాలన్నారు. ప్రతి బీఎల్‌వో వారికి కేటాయించిన ప్రాంతాల్లో విధులు బాధ్యతలను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. అనంతరం రేషన్ కమిషన్ ఆదేశాల మేరకు శిక్షణలో పాల్గొన్న 50 మంది బీఎల్‌వోలకు ఆన్‌లైన్ ఎగ్జామ్ నిర్వహించారు. ఇందులో ఉత్తీర్ణత సాధించిన బీఎల్‌వోలకు సర్టిఫికేట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ సురేష్, ఏఎస్‌వో కేవీ రామ్మోహన్‌రావు, ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ రమణయ్య, తదితరులు ఉన్నారు.

## సమిష్టి సహకారంతో విజయవంతం




**కోవూరు జులై 10 ప్రభాతవార్త :** జిల్లాలోని సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో ఇంటెన్సివ్ టీబీ కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా క్షయ, టీబీ, ఎయిడ్స్ నివారణ అధికారి డాక్టర్ ఎస్‌కే ఖాదర్‌వలి అన్నారు. కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 60 సంవత్సరాలు దాటిన రోగులు ఎవరైనా సీహెచ్‌సీలకు వస్తే వారికి కూడా టీబీకి సంబంధించిన పరీక్ష చేయాలన్నారు. వారిలో దగ్గు, ఆయాసం, నీరసం ఉంటే అటువంటి వారికి స్పుటం పరీక్ష కూడా తప్పక చేయించాలన్నారు. ఇవేమి లేని పక్షంలో అటువంటి వారికి తప్పనిసరిగా ఎక్స్‌రే తీయాలన్నారు. ప్రస్తుతం ఈ ఇంటెన్సివ్ టీబీలో ఎక్స్‌రే కూఆ కీలకపాత్రం పోషిస్తుందన్నారు. గతంలో బీసీజీ ఇంజెక్షన్ వేయడంలో రాష్ట్రంలోనే జిల్లా రెండవ స్థానంలో ఉందని, ఇందుకు వైద్యులు, ఆరోగ్య సిబ్బంది సహకారం ఎంతైనా ఉందన్నారు. అదేస్ఫూర్తిని తీసుకుని ప్రస్తుతం ఈ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలన్నారు. అనంతరం ఆయన సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న ప్రయోగశాలను పరిశీలించి ల్యాబ్ టెక్నీషియన్లకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లీలావతి, వైద్యులు డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ మైనుద్దీన్, డాక్టర్ సలావుద్దీన్, ఫార్మాసిస్ట్ నరసింహులు, తదితరులు ఉన్నారు.

## దగదర్తి జడ్పీహెచ్‌ఎస్‌లో మెగా పేరెంట్స్‌డే కార్యక్రమం



**దగదర్తి, జులై 10, ప్రభాతవార్త :** దగదర్తి గ్రామంలో జడ్పీహెచ్ హైస్కూల్ నందు సీఎం చంద్రబాబునాయుడు ఆదేశానుసారం స్కూల్ నందు మెగా పేరెంట్స్‌డే కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి పలువురు వక్తలు పాల్గొని ప్రసంగించారు. చిన్నతనం నుంచి కష్టపడి చదివి ఉన్నతంగా ఎదగాలని సూచించారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల శ్రద్ద వహించాలన్నారు. పిల్లలు ఎలా చదువుతున్నారో ఉపాధ్యాయులను తల్లిదండ్రులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం తల్లిదండ్రులకు ఆటల పోటీలు, ముగ్గుల పోటీలు నిర్వహించారు. వాటిలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సీనయ్య, సూల్‌చైర్మన్ నజీర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముగిసిన గురుపూర్ణిమ ఉత్సవాలు

**-పోటెత్తిన భక్తులు**



**కోవూరు, జులై 10ప్రభాతవార్త :** కోవూరులోని జాతీయ రహదారిలో వెలసి ఉన్న షిరిడీ సాయి మందిరంలో 23వ గురుపూర్ణిమ సప్తాహ మహోత్సవాలు గురువారం ముగిశాయి. గురుపూర్ణిమ కావడంతో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అదిక సంఖ్యలో ఆలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జగదీష్‌స్వామి, పద్మనాభస్వామి ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలను చేపట్టారు. ఈ సందర్భంగా పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రామలను కన్నులపండువగా చేపట్టారు. పల్లకి సేవ కార్యక్రమానికి ఉభయకర్తలుగా చిల్లకూరు విష్ణువర్ధన్‌రెడ్డి, నిత్య దంపతులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజింగ్ ట్రస్టీ పచ్చిపాల సుజాత, ఫౌండర్ ట్రస్టీ పచ్చిపాల గోపాల్‌రెడ్డి, ఆలయ ధర్మకర్తలు పచ్చిపాల రాధాకష్ణారెడ్డి, పచ్చిపాల మల్లికారనరెడ్డి, భక్తులు ఉన్నారు.

## పెద్దఎత్తున అన్నదానం



**కోవూరు, జులై 10ప్రభాతవార్త :** కోవూరులోని జాతీయ రహదారిలో వెలసి ఉన్న షిరిడీ సాయి మందిరంలో గురుపూర్ణిమ ఉత్సవాల్లో భాగంగా గురువారం ఆలయ ధర్మకర్తలు, దాతలు మన్నె మాల రవిచంద్రారెడ్డి, జ్యోతి దంపతుల సహకారంతో భారీ స్థాయిలో అన్నదానం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వచ్చిన ప్రతి ఒక్కరికీ అన్న ప్రసాదాన్ని దగ్గరుండి అందజేసేలా ఆలయ ధర్మకర్తలు ప్రత్యేక చొరవ తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజింగ్ ట్రస్టీ పచ్చిపాల సుజాత, ఫౌండర్ ట్రస్టీ పచ్చిపాల గోపాల్‌రెడ్డి, ఆలయ ధర్మకర్తలు పచ్చిపాల రాధాకష్ణారెడ్డి, పచ్చిపాల మల్లికారనరెడ్డి, ఆలయ వైస్ చైర్మన్ పచ్చిపాల విజయలక్ష్మి, భక్తులు ఉన్నారు.

## ఘనంగా అన్నదానం



**కోవూరు జులై 10 ప్రభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ పరిధిలో వెలసి ఉన్న షిరిడీ సాయి మందిరంలో గత వారం రోజులుగా గురుపూర్ణిమ మహోత్సవాలు అంగరంగ వైభవంగా గురువారం ముగిశాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆలయాన్ని విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించారు. అనంతరం భారీస్థాయిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పడుగుపాడు సొసైటీ మాజీ చైర్మన్ రామిరెడ్డి మల్లికార్జున్‌రెడ్డి, వారి కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా రాపూరు మండల సర్వసభ్య సమావేశం



**పంగిలి(రాపూరు),జులై10ప్రభాతవార్త :** రాపూరు మండల సర్వసభ్య సమావేశం మండల పరిషత్ ఆధ్యక్షురాలు కుమ్మరిగుంట ప్రసన్న ఆధ్వర్యంలో గురువారం ప్రశాంతంగా జరిగింది. ఈ సందర్బంగా పలు శాఖల అధికారులు శాఖల వారిగా నివేదికలను చదివి వినిపించారు. మండలంలో అభివృద్ధి పనులపై అధికారులు దృష్టి సారించాలని యంపీపీ ప్రసన్న కోరారు. ఈ సందర్భంగా మండలంలోని పలు సమస్యలను కో ఆప్షన్ సయ్యద్ సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకోని వచ్చారు.ఈ కార్యక్రమంలో యంపీడీఓ మారెళ్ళ భవాని, తహశిల్దార్ లక్ష్మీ నారాయణ,వైస్ యంపీపీ వెంకట స్వామి, పలువురు యంపీటీసిలు, సర్పంచ్‌లు, పలు శాఖల అధికారులు పాల్గోన్నారు.

## రాపూరులో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు



**రాపూరు,జులై10ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాపూరులో గురువారం గురుపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో బాగంగా సాయి బాబా మందిరంలో ఉదయం స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు,పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూలాంగి సేవ నిర్వహించారు. తదుపరి మధ్యాహ్నం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, రాత్రి స్వామి వారికి పూజలు,భజనలు నిర్వహించి పల్లకీ సేవ నిర్వహించారు. తదుపరి స్వామి వారికి పవళింపు హారతీ నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామి వారి తీర్ధ ప్రసాదాలను ఆందజేశారు. ఈ పూజా కార్యక్రమాలను స్వర్గియ దగరా రాఘవ రెడ్డి జ్ఞాపకార్ధం వారి కుమారుడు దగరా పాండు రంగా రెడ్డి నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గోని బాబాను దర్శించుకోని పూజలు నిర్వహించారు.

## కండలేరు గురుకులంలో వేడుకగా తల్లితండ్రుల సమావేశం



**కండలేరుడ్యాం(రాపూరు),జులై10ప్రభాతవార్త :** రాష్ట ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌లు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా పేరంట్స్ డే కార్యక్రమం బుదవారం రాపూరు మండలంలోని కండలేరుడ్యాంలో వున్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో వేడుకగా జరిగింది. ప్రిన్స్‌పాల్ భారతి ఆధ్యక్షతన జరిగిన ఈ సమా వేశంలో పాఠశాలలో విద్యార్ధులకు అందిస్తున్న భోదన, బోజన,వసతి వంటి వాటిపై ప్రిన్స్‌పాల్ తల్లితండ్రులకు వివరించారు. అనంతరం పాఠశాల ఆవర ణలో పేరంట్స్‌తో చెట్లు నాటించారు. ఈ సందర్బంగా తల్లితండ్రులకు ఆటల పోటీలు నిర్వహించి గెలు పోందిన వారికి బహుమతులు ఆందజేశారు. ఈ కార్యక్రమానిక ముఖ్య అతిధులుగా హాజరైన తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి నువ్వుల శివరామకృష్ణ, తిరుపతి పార్లమెంట్ వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి తిక్కమనేని ప్రసాద్ నాయుడు తదితరులు మాట్లాడుతూ వెంకటగిరి ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ సహకారంతో గురుకల పాఠశాలో పలు అభివృద్ధి పనులు చేపడతామన్నారు. దీంతో పాటు డయాస్ నిర్మాణంలో ప్యాన్లు, లైట్లు తాను సోంత నిధులతో అందిస్తానని ప్రసాద్ నాయుడు తెలిపారు. ఈ సమావేశంలో సర్పంచ్ బండమ్మ,యంపీటీసి శివరామమ్మ, కమిటీ ఛైర్మన్‌లు ధనమ్మ, పెంచలయ్య, పరంధామి రెడ్డి, కోటేశ్వర రెడ్డి, తదితరులున్నారు.

## 10000 స్టేషనరీ పాఠశాలకు పంపిణీ



**వెంకటాచలం జులై 10 ప్రభావతవార్త:** మండలంలోని పాలిచర్లపాడు ప్రాథమిక పాఠశాల విదర్థుల విద్యాభివృద్ధి కోసం అదే గ్రామానికి చెందిన మమత 10 వేల రూపాయలను గురువారం విరాళంగా అందజేశారు. వల్లూరు కొండప నాయుడు నాయుడు కుమార్తె మమత అమెరికా లో ఉద్యో గం చేస్తుంది. స్వగ్రామం లోని పేద పిల్లల విద్యాబి. వృద్ధి కి ఇక నుంచి ప్రతి యేటా 10 వేల రూపా యలు విరాళం గా అందచేస్తానని ఆమె పేర్కొనా న్నరు. పిల్లలకు అవసరమైన పలకలు, బాలపాలు, పెన్నులు, నోటుబుక్స్ లాంటి విద్యాసామాగ్రి కి ఖర్చు చేయాలనే తలంపుతో ఈ ఆలోచన చేశానన్నారు. మెగా పేరెంట్స్ డే సందర్భంగా గురువారం వీటిని విద్యార్థులకు అందజేసినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె వెంకటే శ్వర్లు, ఉపాధ్యాయుడు రావిళ్ళ శ్రీహరినాయుడు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ సిహెచ్ బాలసుబ్రమ్మణ్య, సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వాములను పూజించుకోవడం ధన్యం



**కోవూరు జులై 10 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు గ్రామ పరిధిలోని సత్యానంద ఆశ్రమం రామకృష్ణానంద ఆశ్రమంలో ఉన్న స్వాములకు గురువారం గురు పూర్ణిమ సందర్భాన్ని పురస్కరించుకుని కోవూరు మండల బీజేపీ అధ్యక్షుడు పోలిశెట్టి వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో శాలువా పూలమాలతో సత్కరించి పాదపూజ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు టి. సురేంద్రరెడ్డి మాట్లాడుతూ ఇటువంటి పర్వదినం సందర్భంగా స్వాములను దర్శించుకుని వారికి పాదపూజ చేయడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా సత్యానంద ఆశ్రమంలోని పురుషోత్తమ తీర్థస్వామి, ఆత్మానంద స్వామి, రామకృష్ణానంద ఆశ్రమ పీఠాధిపతులు కృష్ణానంద గిరి స్వాములను సత్కరించారు. ఈ కార్యక్రమంలో కోవూరు బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ ఐ. వెంకట రాఘవేంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి జి. విజయకుమార్, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి జి. చక్రవర్తి, హర్షవర్ధన్, మండల ఉపాధ్యక్షుడు కె. మురళి, కె. శివకుమార్, ప్రధాన కార్యదర్శి పి. వంశీకృష్ణ, సభ్యులు అశోక్‌రెడ్డి,శివయ్య, అనిల్‌కుమార్, సురేష్, తదితరులు ఉన్నారు.

